


# బహుమతి

**చిట్టూరెడ్డి సూర్యకుమారి**

**అరొక పూరిల్లు.**

**మట్టితో పేడతో** అలికిన ఆ నేల మెంటు **వేలమ మరిపించే** విధంగ వుంది.

**పూరింట్లో** గదులు విశాలంగ ంత్రభంగ **వున్నాయి.** పెరడుబావి నీళ్ళతో మె క్కలు, **చెట్లు పెరడులో** పచ్చగ నిగ గలాడు **తున్నాయి.**

**ఆ పూరిల్లు ఇంటి** యజమాని, ( ముదాసు **స్వహస్తాలతో** నిర్మింపబడింది. ఆ ంటివారి **శ్రమతో** ఆ ఇల్లు నిలుచుంది. అందుకే **పూరిల్లు అయినా** చూడ ముచ్చటగా ుంది.

రామదాసు ఎలిమెంటరీ స్కూల హెడ్ **మాష్టరు** ఆయనే ఐదోక్లాసు క్లాసుటీచర్ **ఆయనే.**

**భార్య** చంద్రమతి. ఆస్థిపాస్తులు ేవుగాని **ఇద్దరు కూతుళ్ళు** ఇద్దరు కొడుకులు.

వారుగాక ఆ ఇంట్లో రామదాసు అమ్మ, తమ్ముడు దేవదాసు వున్నారు. అంటూ పెద్ద వాళ్ళే! ఫుల్ మీల్స్ మూడుపూటలా కావాలి.

శరీరం నిండుగ బట్టాకావాలి. అన్ని ఆ బడిపంతుల జీతంలోనే గడవాలి.


పిల్లలకి ప్రైవేటు చెప్పినా వారు ఏమైన ముట్టచెప్పేది పంట వచ్చినప్పుడే!

ఉన్నవాళ్ళు కాన్వెంటులో చదువుతూ ప్రవేట్లు కూడ అక్కడే చెప్పించుకుంటారు. తన పూరింటికి వచ్చి చెప్పించుకునేది తన లాటి పేదవారేనని తెలుసు. అందుకే వారు యే రూపంలో యిచ్చినా పుచ్చుకుంటాడు రామదాసు.

ఎదుగు బొదుగు లేని జీతం దేనికి సరిపోదు. పిల్లలు మాత్రం ఎదిగిపోయారు. పెద్ద పిల్ల పార్వతి పెళ్ళికి ఎదిగిపోయింది కాని పెళ్లి చేయలేకపోతున్నాడు. చేతికి వచ్చిన జీతం నోటికే సరిపోదు. కట్నం కానుకలు యెక్కడనుంచి తెస్తాడు.

పొట్టపొడిస్తే అక్షరం రాని వాడికి, సైకిలు, వాచ్చివాడి కనీసపు కోరికలు. అవి కూడ ఇచ్చుకోలేడు.

పెద్దబ్బాయి హరీష్ ఎం.ఎ.లో కొచ్చాడు. చిన్నమ్మాయి బి. ఎ. లో చేరింది. ఆఖరి




వాడు ఏదో క్లాసులోకి వచ్చాడు. పిల్లలు ఎలా చదువుతున్నారో! ఎలా పైకి వచ్చారో రామదాసుకు తెలియదు.

చంద్రమతి పిల్లలకోసం ఏమైన చేస్తుంది. ఇస్తరాకులు కుట్టుతుంది. బీడీలు చుట్టుతుంది. వక్కదంచువుంది. రోజుకి నాలుగో ఐదో ఇంట్లో వుండే సంపాదిస్తుంది. శరీరాన్ని దాచుకోవడం తెలియదు. కడుపును కట్టేసుకోవడము తెలుసు.

ఇంటికి యెవ్వరైనా వస్తే అదనంగా బియ్యం యెక్కువవేసి వండదు. రోజు వండినంతే వండుతుంది. తను చివరికి మిగిలిన దానితోనే సరిపెట్టుకుంటుంది.

బస్తీకి మూడు కిలోమీటర్ల దూరంలో వున్న ఆ వూరు అనుకుంటే పల్లె లేకుంటే బస్తీనే!

"పంతులయ్యా! పంతులయ్యా!" అన్న పిలుపు విని రామదాసుతోపాటు ఆ ఇంట్లో వాళ్ళందరూ బయటికి వచ్చారు.

ఆ పిలిచినవాని స్వరంలో వున్న వుద్దుట ఆత్రం విని వచ్చారు.

"పంతులయ్యా! మీ దేవదాసుని పోలీసులు పట్టుకుని వన్ టవున్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకుపోయారు!"

కిత్తనారతో చాప అల్లుతున్న తల్లి వులిక్కిపడింది.

దేవదాస్ పోలీస్ స్టేషన్‌కి పోవడం ఇది రెండోసారి. మొదటిసారి విన్నప్పుడు భయంతో ముడుచుకుపోయారు. అత్తాకోడళ్లు దేవదాస్ చనిపోయినట్లే ఏడ్చారు.

తల్లి పెద్దకొడుకు వైపు అర్థిస్తున్నట్లుగా చూచింది. రామదాస్ చెమటలు గ్రక్కుతూ పోలీస్ స్టేషన్‌కు పరుగెత్తిపోయాడు.

పిల్లలు చెడిపోడానికి చాల వరకు తల్లే బాధ్యురాలు. అతి గారాబంగ, గుడ్డిగ ప్రేమిస్తారు. ఆ గుడ్డి ప్రేమ యెక్కడికి దారి తీస్తుందో ఆ తల్లి తెలుసుకోలేదు. అలాటి ప్రేమతోనే దేవదాస్ చెడిపోయాడని రామదాస్ అభిప్రాయము.

అందరికంటె చిన్నవాడు. ఎర్రగ బొద్దుగా వుంటాడు. అందమైన కొడుకును పిచ్చిగ ప్రేమించింది అమ్మ. వాడే తెలుసుకుంటాడు అంటూ వెనకేసుకువచ్చేది.

అమ్మ ఇచ్చే పావలా - అర్ధా ఇప్పుడు సరిపోదు. ఎలాగ సరిపోతుంది?

మద్రాస్‌లో విడుదలయ్యే ఇంగ్లీషు పిక్చర్ హైదరాబాదులో కొత్త రిలీజ్ హిందీ సినిమా చూడటానికి అమ్మ రూపాయి ఎలా సరిపోతుంది!

టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసినా, బ్లాకులో టికెట్టుకు, హోటల్‌కి, సరదాలకి యెంతవున్నా సరిపోదు.

తనలాగే సరదాలున్నవారితో దేవదాస్‌కు స్నేహమైంది.

మొదట్లో ఇంట్లో దొరికిన వస్తువులు అమ్మి సరదా చేసుకునేవాడు.

ఇంట్లో వాళ్లు జాగ్రత్తపడితే వూరు మీద పడ్డాడు.

చేతులు తిరిగిన నేరస్తులకు ఈ చిన్న వాళ్లను యెలా వుపయోగించాలో తెలుసు.

కుర్రాళ్లను దగ్గరకు తీసి తర్ఫీదుఇస్తారు.

రోజు తమ కంటికెదురుగా తిరిగే పిల్లలను యెవ్వరూ అనుమానించరు.

ఆదమరచి వున్నవారి సైకిళ్లు యెత్తుకు వెళ్లి, వారికి అప్పగిస్తారు. ఆ చిన్నపనికి వారికి ముట్టిన డబ్బుతో ఆ రోజు జల్సా చేస్తారు.

ఆ తర్వాత ఆ సైకిలు కొన్ని సామానులు రంగు మార్చబడి వూరు దాటిపోతుంది.

జేబులుకొట్టే నేర్పు లేకపోయినా కొట్టినవాడు అందిచ్చిన పర్సులు, తూనీగల్లాచేతులు మారుస్తూ యెత్తుకుపోవడం నేర్చుకుంటారు.

అలాటి వారితో స్నేహం చేసిన దేవదాస్‌కు చదువు అంటలేదు.

అన్న పిల్లలు బుద్ధిగా చదువుకోచిన్నాన్న అని తనకంటె చిన్న వాళ్లు చెప్పుతుంటే ఆనందంగ నవ్వుతాడు.

అలానవ్వే 'బాబాయ్' అంటే పిల్లలకు ఇష్టం.

ఎప్పుడు నవ్వుతూ జాలీగ వుంటాడు. చూచి వచ్చిన సినిమా విశేషాలు చెప్పుతాడు. వారికి యెప్పుడూ ఏదో ఒకటి కొని తీసుకువస్తుంటాడు.

ఇంట్లో గడవని రోజు వదినకు డబ్బులు ఇస్తాడు

"దేవయ్యా! ఈ డబ్బు నీకు ఎక్కడిదీ!" అంటే నవ్వుతాడు.

"వదినా! సిమెంటు బ్లాకులో అమ్ముడు ద్వారా! కొనే వారికి అమ్మేవారికి మధ్యవర్తిగా వ్యవహరిస్తే కమీషన్ వస్తుంది.

"కమీషన్ వ్యాపారం వదినా!" అంటూ నవ్వుతాడు. అలా ఆనందంగా నవ్వే మరిదిని కొడుకులా చూచుకుంటుంది. అతనికి అమ్మ అంటే ప్రేమ. వదిన అంటే ఇంకా ప్రేమ.

తనకంటె, రెండు సంవత్సరాలు చిన్నవాడైన హరీష్ బాబాయ్ అని పిలుస్తుంటే దేవదాస్ మనసు పులకరించిపోతుంది.

తన ఈడు పార్వతికి పెళ్లి చేయాలని ప్రేమగా బాబాయ్ అని నిండుగా పిలిచే తన వారికి ఏది కొదువ లేకుండా చేయాలని వుంటుంది.

మనస్సునిండా ప్రేమ, కోరికలు వున్నాయి. అవి తీర్చే శక్తే లేదు.

పెద్ద చేతులతో చెయ్యి కలిపి కోరి

తెచ్చినా అది అన్నయ్య వదిన ముట్టరు.

నీతి - న్యాయము - దేవుడు - ధర్మాలు అంటూ వాటిని పట్టుకుని వ్రేలాడతారు. లోకం సంగతి వారికి తెలియదు. నూతిలో కప్ప బెక్-బెక్ మని అన్నట్లు నీళ్లు దేవుడు-దేవుడూ అంటూ జీవిస్తారు.

తను వేరే ప్రపంచాన్ని చూశాడు. కొంతమంది ఎక్కువ అన్ని అంతస్తులు ఎలా కట్టారో! భూమి పుత్ర యెలా సంపాదించుకోగలిగారో తెలుసుకున్నాడు.

నీతి-నీతి అనుకుంటే కడుపు నిండదు. వరదాలు వుండవు. దొంగకి-వ్యభిచారికి దేవుడంటే ఇంకా భక్తి శ్రద్ధలు ఎక్కువ వుంటాయి. అది అదే! ఇది ఇదే! అది అన్నయ్యకు చెప్పేది ఎట్లా? పైగా పాడైపోతున్నా వనుకుంటూ జాలిగా వారు చూచే చూపు లమంచి తప్పుకుని తిరగవలసి వస్తుంది దేవదాస్‌కు.

పొద్దున వెళ్లిన రామదాస్ సాయంత్రానికి దేవదాస్‌ను వెంటబెట్టుకుని వచ్చాడు.

అలసటతో అవమానంతో అతని ముఖం వాడిపోయింది. మునసబుని వెంట తీసుకుని వెళ్లి పోలీసువాళ్లకి చెప్పించి జామీను వుంచి విడిపించుకువచ్చాడు.

మరోసారి వాడేదైనా పట్టుబడితే ఇక ఈ వూళ్లో వుండలేము అనుకుంటూ రామదాస్

"అమ్మా! నీ కొడుకుకు ఏం చెప్పుకుంటావో, ఏం చేసుకుంటావో. మరొక్కసారి నేను పోలీసుస్టేషన్‌కి పోను. ఈ రోజునుంచి వాడికి నాకు ఏలాటి సంబంధం లేదు" అని స్పష్టంగా చెప్పాడు. ఆ మాటకు తిరుగు లేదని ఆ ఇంట్లో వాళ్ళందరికి స్పష్టమైంది.

దుఃఖం-కోపం ప్రేమ వుప్పరికొనగా దేవదాసుని, చేతికందిన చీపురుతో కొట్టింది నా కడుపున చెడపుట్టావు కదరా! అంటూ.

చీపురు దెబ్బలు మౌనంగా భరిస్తున్న మరిదిని చూసి చంద్రమతికి దుఃఖం ఆగలేదు. అడ్డం నిలుచుని అత్త చేతిలో చీపురు లాగేసింది. దేవదాస్‌ను చేతుల్లోకి తీసుకుని పెద్దగా ఏడ్చేసింది.

తల్లి ఒడిలో విశ్రాంతి తీసుకున్నట్లు వదిన వడిలో తలవుంచి పడుకున్నాడు. పిల్లలు బిక్కు బిక్కుమంటూ తలా మూల వుండిపోయారు.

దేవదాస్‌ను ఈ పరిసరాలనుంచి, స్నేహితులనుంచి దూరంగా పంపేయాలని అనుకున్నాడు రామదాస్.

దేవదాస్‌ను తన మేనమామ వూరికి తీసుకెళ్ళి పరిస్థితులన్నీ తెలిపాడు.

వాడి గురించి ఇక బెంగ వదిలేయి. వాడి బాధ్యత నాది అంటూ రామదాస్‌కు ధైర్యం చెప్పి పంపేసాడు.


మామ శకునిమామ లాటి వాడు. అవసరాలు ఏర్పడితే దూరంగా వుంటాడు.

అల్లుడి కమీషన్ వ్యాపారాన్ని ప్రోత్సహించాడు.

దేవదాస్ తెలివితేటలకు ముచ్చటపడి చేయూతనిచ్చాడు.

కొద్దికాలంలోనే ఆస్తిని సంపాదించుకున్నాడు. ఆ సంపాదనకు దారి చూపాలికనుక చిన్న వ్యాపారం ప్రారంభించాడు. కూతుర్ని ఇచ్చి పెళ్లి చేసి దేవదాస్‌ను మరీ గట్టి బంధంతో కట్టేసుకున్నాడు.

దూర దేశంలో వున్నవాడికి స్వదేశం మీద గాలి మళ్లినట్లు దేవదాసుకు పుట్టిల్లు

గుర్తుకు వచ్చింది. ఇంటినుంచి పంపివేః అన్నమీద కోపంతో బింకంతో వుం పోయాడు కాని తల్లిలాంటి వదిన పిల్ల గుర్తుకు రాసాగారు.

వున్నట్టుండి బయలుదేరిన అల్లు ఆపినా ఆగడని కూతుర్ని కూడ ప్రయాణ చేయించాడు.

దొరబాబులా వున్న బాబాయిని పిల్ల కొత్తగా చూశారు.

పార్వతి మిషన్ కుట్టుతోంది. పెళ్లిమా తలచినట్టులేదు! యం. ఎ. చదివిన హరీష్ వుద్యోగం రాలేదు గడ్డం పెంచుకుని తిరు తున్నాడు.

బి. యె. చదువుతున్న చిన్నది మం బట్టలు లేక కాలేజికి పోను సిగ్గుపడుతుంది.

వదిన దగ్గు జ్వరంతో మంచంలో వుం క్షయ లక్షణాలు స్పష్టంగా కనబడుతున్నాయి ఆసుపత్రికిపోతే డాక్టరు ఆ మాట చెప్పుతా డేమోనని భయపడినట్లు ఇంట్లోనే వుంది.

ఆ స్థితిలో వున్న తనవారిని చూచి దేవ దాస్ గుండె నీరై పోయింది.

తన దగ్గర వున్న డబ్బుతో అత్యవస రాలు తీర్చాడు. కాని ఆ ఇంటి దరిద్రాన్ని తీర్చలేకపోయడు.

పార్వతికి పెళ్లి-వదిన జబ్బు హరీష్‌కి వుద్యోగం. కొన్నివేలు కావాలి. వాళ్లకి కావాలంటె జాలకులను దోస్తాడు. గుడులను కొల్లగొట్టగలడు. కాని ఈ నీతిమంతులు స్వీకరిస్తారా! వస్తులతో పడుకుంటారు, జబ్బుతో కుళ్లిపోతారే కాని దేవుడు-దేవుడు అంటూ ఆయన చెప్పిన నీతిని వదలరు.

వీరికి ఏవిధంగా సహాయపడగలడు? ఆలోచనలలోనే తెల్లవారింది.

దేవదాస్ బాగుపడ్డాడు. ఏదో వ్యాపారం చేస్తున్నాడు. ప్రయోజకుడై వాడవి ఆ ఇంటి వారందరికి మహా సంతోషంగా వుంది. వారి కష్టాలను మరచిపోయారు.

ఆరోజు దినపత్రికలో వాంటెండ్ కాలమ్ కొరకుచూస్తున్నహరీష్‌కి, ఒక దేవాలయంలో జరిగిన దొంగతనం గురించిన వార్త ఆసక్తి కలిగించింది. దొంగతనం గురించి పోలీసు లకు ఇంకా ఆచూకి తెలియలేదు. తెలిపిన వారికి 20 వేల వరకు బహుమతి ప్రకటింప బడినది! అన్న ప్రకటన చూచి పైకి చదివి దేవదాస్ వైపు చూశాడు.

'బాబాయ్ అలాటి వారితో స్నేహం వుండేది కదా' అని అడగబోయి వూరు కున్నాడు.

ఇప్పుడు మంచిగ బ్రతుకుతున్నాడు.పిన్ని కూడ వచ్చింది. వెనుకటి సంగతులు జ్ఞాపకం చేయకూడదు అని వూరకుండిపోయాడు.

అన్న చదివిన న్యూస్‌విని చిన్నవాడు. "ఆ దొంగల ఆచూకి మనకి తెలిస్తే! అది పోలీసులకు చెప్పితే!! ఆ బహుమతి వస్తుంది. భలె! భలేగా వుంటుంది కదరా!"

కాలేజీకి సైకిల్లో పోతున్నట్లు వూహాల్లో తేలిపోతున్న ఆ చిన్నవాడిని దేవదాస్ చూశాడు.

వదిన కంగు కంగు మని దగ్గుతుంది. అమ్మకు కళ్లు కనిపించటంలేదు. దేనికోసమో వెతుక్కుంటుంది.


వదిన జబ్బు ఇంటివారికి శోకకముందే చికిత్స జరగాలి. పార్వతికి పెళ్లి-హరీష్‌కి వుద్యోగం చిన్నవాడికి సైకిల్ ....

రామదాస్‌కి సంసారభారం మరీ భారమై పోయినట్లు భుజాలు వంగిపోయాయి.

ఆ నెల కూడా జీతాలు రాలేదు. ఇప్ప టికే జీతాలకి మించి అప్పులు చేశాడు. భార్య ఆరోగ్యం మరీ కృంగదీస్తుంది. వైద్యం చేయించకపోతే అది దక్కదు.

అతని ప్రాణం వస్సూరు మంటుండగా ఇంట్లోకి వచ్చి పై పంచ దండెం మీద వేస్తూ అలా చూశాడు.

జానెడు వెడల్పున దేవదాస్ బెల్టు దండెం మీదనుంచి క్రిందికి జారుతుంది. యధాలాపంగ సరిగా పెట్టుతుండగా గోలీలాంటి వస్తువు క్రింద పడింది. అది తీసుకుని చూశాడు. అతని భృకుటి ముడుచుకుంది. బెల్టుని తడ వగా అలాటివి మరి కొన్ని అందులో గుప్తంగా దాచినట్టు అర్థమైంది. అతని ముఖం వివర్ణమైపోయింది. అవి విఖవలేవి గాజుముక్కలు కాదని డైమండ్స్! అని వివేకం హెచ్చరించింది.

చలిజ్వరం వచ్చిన వాడిలా రామదాస్ వణికి పోయాడు. కుర్చీలో కూలబడి పోయాడు.

తన తమ్ముడు-తన రక్తం పంచుకుని పుట్టినవాడు యింత దుర్మార్గుడా! ఇదా వీడు చేస్తున్న వ్యాపారం!

దేవాలయాలను దోచేటంతటి వాడేమిటి! ఇవి అమ్మవారి హారంలోని డైమండ్స్ కాదు కదా! భగవాన్ స్నేహితులతో చేరి చెడిపోయాడని తలచేదే కాని ఇంతగ గాడ్డై పోయాడని అనుకోలేదు.

తమ్ముడని జాలితలిస్తే వాడికి అన్యాయమే చేసినట్లవుతుంది. మూర్ఖుడి కృపై బెత్తం పడాల్సిందే! వాడి జీవితాన్ని దిద్దే బాధ్యత వారికున్నది. ఇలా వదిలేస్తే రేపు ఖూనీదాకపోడని నమ్మకమేమిటి? పరలోక సుఖంలేక విశ్వాగ్నిలో కాలిపోతాడు. శిక్ష ఇక్కడే అనుభవించితే శాశ్వతమైన పర లోకంలో చోటువుంటుంది. 'అని తలుస్తూ' తమ్ముడూ తమ్ముడూ! అంటూ హృదయం ఘోషించింది.

బస్టాండులో వున్న దేవదాసును పోలీసులు వచ్చి చుట్టుముట్టారు. వారిని చూసి దేవదాస్ ఆశ్చర్యపోలేదు. పారిపోవటానికి ప్రయత్నించ లేదు. చిరునవ్వుతో వారివెంట వెళ్ళాడు.

అన్నయ్య నిజాయితీకి ఆశ్చర్యమేసింది. ఆ మంచివాడికి మంచిరోజులు వస్తాయి. అదిచాలు. తనేమైనా ఫర్వాలేదు అనుకుని నిట్టూర్చాడు.

*   *

జైలులోని చీకటి గదిలో పడివున్న దేవదాసుని చూసిన హరీష్, చిన్నపిల్లవాడిలా యేడ్చాడు.

దేవదాసుని పోలీసులు చితకతన్నారు. అవి పైకి కనపడని మూగదెబ్బలే అయినా ప్రాణం తీసేవి.

'బాబాయ్! నీ వెందుకిలా చేశావు? ఇక్కడికి యెందుకు వచ్చావు నీ బ్రతుకేదో నీవు బ్రతక్కపోయావా?

బాబాయ్! నిన్ను పట్టియిస్తే వచ్చే బహుమతితో మేము సుఖపడుతామని ఎలా అనుకున్నావ్ బాబాయ్!

నీ రక్తపు బహుమతి మాకు సంతోషాన్ని ఇస్తుందా!

ఈ రోజు నేను ఎందుకు వచ్చానో తెలుసా బాబాయ్! నా యం. ఎ. డిగ్రి దేనికి పనికిరాలేదు. దొంగతనం చేసిన వాడిని, వారి కుటుంబాలను సంస్కరించాలని బ్రతుకు తెరువుకు ఏదో యిస్తామన్నారు. అందులో నా పేరు నమోదు చేయించుకుందామని వచ్చాను.

మా బాబాయ్ దొంగ! నేను దొంగనే బాబాయ్!....

నిజాయితీపరుడైన రామదాస్‌కు ఏ బహుమతి రాలేదు. తమ ప్రతిభతోనే దేవదాసుని పట్టుకున్నదని, ఆ బహుమతిని పోలీసులే పంచుకున్నారు.

తను బెల్టులో దాచిన డైమండ్స్ యెన్ని ప్రక్కలకు జారుకున్నాయో!! ఎన్ని ప్రభుత్వానికి ముట్టివుంటాయో!!

పిచ్చిగ హరీష్ వైపు చూస్తుండిపోయాడు దేవదాస్! □

